**గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ సతీష్ చంద్ర శర్మమరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి అభినంద్ కుమార్ షావలీ**

**టేకన్ ఆఫ్ రిట్ పిటిషన్ (పిల్) నెం.17/2018**

**ఉత్తర్వు:-(గౌరవనీయ *ప్రధాన*** *న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మచే వెలువరించబడినది)*

బాలికలు మరియు బాల్య వివాహ బాదితుల విషయంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ కోర్టుకు 15-12-2017నా రాసిన లేఖ నుండి ప్రస్తుత రిట్ పిటిషన్ (ప్రజా ప్రయోజన వ్యాజ్యం) ఉత్పన్నమైనది. ఈ క్రింది ఆదేశాలను జారీ చేయుటకు ఒక ప్రార్ధన చేయబడినది:-

1. బాల్య వివాహబాధితులకు అన్ని విద్యా సంస్థలలో 5% రిజర్వేషన్ కల్పించాలి.
2. బాల్య వివాహ బాధితుల కోసంప్రత్యేక నైపుణ్యం/ఉద్యోగ ఆధారిత వృత్తి శిక్షణ కార్యక్రమాన్ని స్వయం పారిశ్రామిక వేత్తల కోసం ఆర్థిక సాయంతో ప్రారంభించాలి.
3. వారికి వారి పిల్లలకు ఐ.సి.డి.ఎస్. పథకం లేక ఇతర ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అదనపు ఆహార పంపిణీ చేయాలి.
4. బాల్య వివాహ బాధితులకు ఉచిత న్యాయ సాయం మరియు సలహాను అందించాలి.
5. రాష్ట్రంలో ఉద్యోగాలలో బాల్య వివాహ బాధితులకు 3% రిజర్వేషన్ కల్పించాలి.

6. బాల్య వివాహ బాధితుల కోసం ప్రత్యేక ఆరోగ్య కవరేజ్ ప్రణాలిక రూపొందించి అమలు చేయాలి.
7. బాల్య వివాహ బాధితుల కోసం, ఉన్నత విద్య వృత్తి శిక్షణ కోసం స్పనార్స్ షిప్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలి.
8. బాల వధువులందరికీ వయసు ధృవీకరణ పత్రములు జారీ చేయాలి, తద్వారా కామారా ప్రాయం లోని వారు ప్రత్యేక పథకాల పరిధిలోని వాస్తారు.
9. అన్నీ బాల్యవివాలు చెల్లనివిగా చేయుట.
10. నిర్భయ నిధితరహాలో,బాల్య వివాహ బాదితుల కోసం ప్రత్యేక నరావాస ప్యాకేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి."

తెలంగాణ ప్రభుత్వ, మహిళా వృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, డైరెక్టరు, సవిస్తరమైన ప్రతి ప్రమాణ పత్రమును దాఖలు చేసారు అందులోని సంబంధిత పేరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

"1. *బాల్య వివాహ బాధితులకు అన్ని విద్యా సంస్థలలోనూ సీట్లలో 5% రిజర్వేషన్లు ఉండాలి:*

- "ఇది ఒక విధాన నిర్ణయము మరియు దీనికి సంప్రదింపులు అవసరము కావచ్చును. కానీ, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన బాల లందరికీ కావల్సిన సాయాన్ని పాఠశాల విద్య వరకు అందిస్తున్నది మరియు హైదరాబాదులో మహిళల కోసం ఒక పాలిటెక్నిక్ నడుపుతున్నది. బాలలకు, రెసిడెన్షియల్/నాన్ రెసిడెన్షియల్

పాఠశాలలలో ప్రవేశం సులభ తరం చేయబడుతున్నది.

*2. బాల్య వివాహ బాధితులు కోసం స్వయం పారిశ్రామిక వేత్తలి కోసం, ఆర్ధిక సాయంతో ప్రత్యేక నైపుణ్య/ ఆధారిత వృత్తి శిక్షణా కార్యక్రమం ప్రారంభించాలి.*

- "మహిళా ఫైనాన్స్ కార్పోరేషన్, స్వయం– పారిశ్రామిక వేత్తలకు, ఆర్ధిక సాయంతో సహ, అనాధ మహిళలకు మరియు బాలికలకు ప్రత్యేక నైపుణ్యం/ ఉద్యోగ ఆధారిత వృత్తిశిక్షణ కార్య క్రమాలను ఏర్పాటు చేస్తునది.

*1. ఐ.సి.డి.ఎస్. పథకము లేక ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వారికి మరియు వారి పిల్లలకు ఎక్కువ ఆహారాన్ని పంపిణీ చేస్తున్నది.*

- "ఆహారము, పోషకాహారము మరియు ఇతర ప్రాథమిక, అనేక వసతులు కల్పించబడినవి.

*2. ఉచిత న్యాయ సహాయము మరియు సలహాను బాల్య వివాహబాధితులకు అందచేయవలెను.*

- "ఐ.సి.డి.ఎస్. డి.ఎల్.ఎస్.ఎ. మరియు ప్రత్యేక న్యాయ సలహాదారు ద్వారా ఉచిత న్యాయ సలహా మరియు సలహా అందచేయబడును.

*3. బాల్య వివాహ బాదితులను రాష్ట్రంలోని ఉద్యోగాలలో 3% రిజర్వేషన్ ఉండాలి.*

- "ఇది విధాన పరమైన నిర్ణయము మరియు ఇది బాల్య వివాహాలను ప్రోత్సహించే అవకాశము న్నందు వలన ఇది సాధ్యం కాకపోవచ్చును.

*4. బాల్య వివాహ బాధితులకు, ప్రత్యేక ఆరోగ్య కవరేజ్ పథకాలను*

*రూపొందించి అమలు చేయాలి.*

- "స్వాధర్ గృహ మరియు రాష్ట్ర గృహాలలో నివశించే పిల్లలకు అవసరమగు ఆరోగ్య వసతులు ఏర్పాటు చేయబడినవి

*5. బాల్య వివాహ బధితుల కోసం, ఉన్నత విద్యా, వృత్తి శిక్షణ కోసం స్పాన్సార్ షిప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి.*

- 10వ తరగతి అంత కన్నా తక్కువ చదువు కున్న పిల్లలకు కస్తూర్బాగాందీ బాలికా విద్యాలయాలలోను, 10వ తరగతి తర్వాత డిప్లోమో చదవాలను పిల్లలకు, అమీర్ పేటలో ఉన్న దుర్గాబాయి దేశ ముఖ్ పాలిటెక్నిక్ కాలేజీ లో చేర్చుకుంటారు. పాలిటెక్నిక్ విద్య పూర్తైన తర్వాత వారు ఉద్యోగాలకు సిద్ధం అవుతారు.

*6. బలికావధువులందరికీ వయసు ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, తర్వాత కౌమార ప్రాయంలోని పిల్లల ప్రత్యేక పథకాల పరిధి లోనికి వస్తారు.*

- "బాల నేరస్థుల న్యాయ చట్టం పేర్కొన్నట్లుగా బాలల సంక్షేమ సంఘం (సి.డబ్ల్యు.సి) అవసరమైన చోట వయసు నిర్ణయ ప్రక్రియ నిర్వహించబడును.

*7. బాల్య వివాహాలను రద్దు చేయాలి. "శాసనము ప్రకారం వివాహం చెల్లదు.*

-

*8. నిర్భయ నిధి తరహాలో బాల్య వివాహ బాధితుల కోసం ప్రత్యేక పునరావాస ప్యాకేజీలను ప్రవేశ పెట్టాలి.*

- ఎ. హైదరాబాదులో బాల్య వివాహ బాధితులకు ప్రత్యేక గృహం/ స్వాధర్ గృహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది

ఇది బాధితులకు సమగ్ర సేవలను అందిస్తుంది.

బి. బాల్య వివాహాల పిల్లలు 21 సంవత్సరముల వయసు వరకు గృహాలలో ఉండి ఈ క్రింది సేవలను పొంద వచ్చును:

a. అ. సంబంధిత వ్యయములు
b. ఆ. పోషకాహారము
c. ఇ. వినోద సౌకర్యాలు
d. ఈ బాధితులను రక్షించి ప్రభుత్వముచే నడుపబడుతున్న గృహంలోకి గానీ, లేక రిజిస్టరైన బాలల సంరక్షణ గృహం లోకి గాని చేర్చినట్లయితే, సంబంధిత గృహం విద్యను కొనసాగించుటకు వృత్తి పరమైన శిక్షణా సౌకర్యాలు అందించాలి. ఆ తర్వాత, బాల నేరస్తుల న్యాయం ( బాలల సంరక్షణ మరియు రక్షణ) చట్టం2015 మరియు రూల్ 2016లో పేర్కొన్న విదానాల పాటింపుపై అటువంటి బాలలను వారి తల్లి దండ్రులను అప్పగించెదరు.

బాల్య వివాహ బాధితులకు 5% రిజర్వేషన్ కల్పించుట తప్ప బాధితులను ఇతర పిల్లలతో సమానంగా తీసుకురావటానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదని, వారికి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంతో పాటు దుర్గాబాయి దేశ్ ముఖ్ పాలి టెక్నిక్ ప్రవేశం కళాశాలలో ఉన్నత విద్య ద్వారా శిక్షణకు వేదికను కల్పించి తగు డిగ్రీలతో వారిని ఉద్యోగాలకు సిద్దం చేసున్నట్లు పైన చెప్పిన సమాధానము స్పష్టంగా చేస్తున్నది బాల్య వివాహ బాధితులకు ప్రత్యేక గృహం/స్వాధర్ గృహం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన

చేస్తున్నప్పటికి, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని పేర్కొనబడినది.

అందువలన బాల్య వివాహ బాధితులకు ప్రత్యేక గృహం/స్వాధర్ గృహం అందించుటకు, బాల న్యాయం (బాలల రక్షణ మరియు సంరక్షణ) చట్టం 2015 లో పేర్కొన్న శాసనాత్మక నిబంధనలు దృష్టిలో ఉంచుకుని తగు విధంగా నిర్ణయం తీసుకోవాలి, ఇప్పటికే చేయకపోతే, ఆరు నెలల వ్యవధిలో, పైన పేర్కొన్న సమస్యకు సంబంధించి ఈ కోర్టు రిజిస్ట్రార్ జనరల్ ముందు పురోగతి నివేదికను కూడా దాఖలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా, విద్యా సంస్థలలో బాల్య వివాహ బాధితులకు రిజర్వేషన్లు కల్పించుటలో అవకాశాలను అన్వేషించవలెను.

పైన పేర్కొన్న రిట్ పిటిషన్ను (ప్రజా ప్రయోజన వ్యాజ్యం ) పరిష్కరించబడింది.

పెండింగులో ఉన్న ఇతర దరఖాస్తులు ఏవైనా ఉంటే ఆవి ముగించబడినవి. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

**సతీష్ చంద్ర శర్మ, న్యాయమూర్తి**

**అభినంద్ కుమార్ షావలీ, న్యాయమూర్తి**

28.01.2022